# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ: మంత్రి కొండా

## వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

## సీఎం పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్ష



వాయిస్ టుడే, హనుమకొండ: వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులతో, ప్రజాప్రతినిధులతో మంత్రి సురేఖ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి నేరుగా హెలికాప్టర్ ద్వారా వరంగల్ టెక్స్టైల్ పార్కు కు చేరుకుంటారని అన్నారు. టెక్స్టైల్ పార్కులో ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం పరిశీలిస్తారని పేర్కొన్నారు. సందర్శన అనంతరం పూర్వ సెంట్రల్ జైల్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పరిశీలిస్తారని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులపై అధికారులతో సీఎం సమీక్షిస్తారని మంత్రి అన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు చేరుకొని అభివృద్ధిపై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్షిస్తారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత పెద్ద నగరమైన వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దీనికి ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్మార్ట్ సిటీగా, అదేవిధంగా ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని రంగాలలో వరంగల్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కుడా పరిధిలోని ఇతర జిల్లాల ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉన్నారని అన్నారు.

ముఖ్యమంత్రి గారిని కోరిన వెంటనే ముందుగా వరంగల్‌లో సమావేశాన్ని నిర్వహించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేసారని, వరంగల్ ఫైనల్ మాస్టర్ ప్లాన్ ను ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. మాస్టర్ ప్లాన్ తో జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కలెక్టరేట్లో నిర్వహించే సమావేశంలో ఎజెండాలోని అంశాలను సమగ్రంగా చర్చిస్తారని పేర్కొన్నారు. వరంగల్ మాస్టర్ ప్లాన్ పై మొదటి అంశంగా చర్చించనున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ పథకం నిధులతో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు మంత్రి సురేఖ. అండర్ డ్రైనేజీ నిర్మాణం, అదేవిధంగా అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తికి చర్యలు చేపట్టే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా శక్తి రుణాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, దశల వారిగా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మామునూరు ఎయిర్పోర్ట్, కాళోజీ కళాక్షేత్రంపై కూడా చర్చించే అంశాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,ఇతర ఉన్నతాధికారులతో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న బన్న లక్ష్మన్ దాస్




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 27 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,సామాజిక కార్యకర్త,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మన్ దాస్ హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ వారిచే అంబేద్కర్ జాతీయ అవార్డు ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. అంబెద్కర్ జాతీయ అవార్డు పొందిన సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బన్న లక్ష్మన్ దాస్ పని చేసిన ప్రతి పని లో ఫలితం తీసుకురావడంలో నేర్పరి అని,ఏ సంస్థ లో చేసిన ప్రజల కు దగ్గరగా ఉంది కష్టపడి చేయగలరని, అంబేద్కర్ నేషనల్ అవార్డు తెలంగాణ నుండి తీసుకోవడం ఆనందించదగినదని అన్నారు. 2002 లో సా స్వచ్చంద సంస్థ ఏర్పాటు చేసి మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తి,వైద్య ఆరోగ్య, పర్యావరణ అంశాలపై కృషి చేయడం గొప్పదని వారు అన్నారు. స్వేరోస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, సర్పంచ్ తిరుపతితో కలసి "ఈచ్ వన్ టీచ్ టెన్" కార్యక్రమం మంచి ఫలితాలను అందించింది అలాగే మంచిర్యాల ఎన్టీఆర్ నగర్ లో విద్యార్థులు, పేరెంట్స్, ప్రిన్సిపాల్ రమణ కుమార్, జన్నారం ఇందన్ పల్లి లో జాడి మురళితో కలసి జిల్లా కలెక్టర్ గా పని చేసిన అప్పటి కర్ణన్, డిఈఓ రమాకాంత్ రావ్, వయోజన విద్యా సంచాలకులు పూరుషోత్తం నాయక్ సలహాలతో 100 శాతం అక్షరాస్యతను సాధించడం జరిగిందని, స్వేరో హరితహారం లక్షటి పేటలో డిప్యూటీ ఎఫ్ఆర్ఓ అబ్దుల్ అజార్ తో కలసి మొక్కలను పెంచడం, చెట్లు ఉపయోగం కోసం అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ,సామాజిక అంశాలపై మొదటి నుండి పని చేయడం వల్ల నే అవార్డు వచ్చిందని అవార్డు గ్రహిత బన్న లక్ష్మన్ దాస్ అన్నారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,కవి,గాయకులు,రచయిత,కాంగ్రెస్ నాయకులు దరువు ఎల్లన్న ,కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓయూ జాక్ కన్వీనర్ దుర్గం భాస్కర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, మాజీ ఎంపిటిసి బన్న స్వరూప కుటుంబ సభ్యులు,యోగ శిక్షకులు, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యదర్శి బాదే వెంకటేష్ పాల్గొన్నారు. సింగరేణి ఉద్యోగి కి అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా దరువు ఎల్లన్న,దుర్గం భాస్కర్, దాగం మల్లేష్ పలువురు అభినందనలు తెలియ చేశారు.




# సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం పెన్షన్ అదాలత్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 27) గురువారం న కొత్తగూడెం ఏరియాలో జిఎం ఆఫీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎం. కనకమ్మ సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ అధ్యక్షతన సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం పెన్షన్ అదాలత్ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, ప్రతినిధ్య సంఘం ఐఎన్టియూసి ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సింగరేణి అదికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు లు ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగినది.

ముందుగా అసిస్టెంట్ రీజనల్ కమిషనర్ నుండి ప్రమోషన్ పై రీజనల్ కమిషనర్ గా పదవోన్నతి పొందిన సందర్భంగా కమిషనర్ కు ఏరియా జనరల్ మేనేజర్ పుష్పగుచ్ఛంతో శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం జిఎం మాట్లాడుతూ సీఎం పిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎం పిఎఫ్ సెటిల్మెంట్ లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని అలాగే ఏరియా నందు ఉన్న ఎటువంటి కారణాల చేతనైన పరిష్కారం/ సెటిల్మెంట్ కానీ కేసులు ఏమైనా ఉంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది నేరుగా సీఎం పిఎఫ్ కార్యాలయం నందు సంప్రదించి వారి సేవలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ఇటువంటి కార్యక్రమాలను తరచుగా ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలపై అవగాహన పరిష్కార మార్గాలు తెలుస్తాయని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల పెన్షన్ సీఎంపిఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పిఓలు సంబంధిత సిబ్బందితో చర్చించడం జరిగినది. అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన సి-కెర్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో చేయాలని అలా ప్రాసెస్ చేస్తున్నప్పుడు వస్తున్నా అవాంతరాలను గురించి చర్చించడం జరిగింది. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ రిఫండ్ మరియు పెన్షన్ అమౌంట్ ను త్వరితగతిన వారి యొక్క బ్యాంకులలో క్రెడిట్ కావడానికి కావలసిన డాక్యుమెంట్లను మరియు సూచనలను సీఎంపిఎఫ్ కమిషనర్ సూచించడం జరిగినది. అలాగే కొత్త సీఎంపిఎఫ్ నామినేషన్ పత్రాలను మార్చుడం జరిగినదని, మార్చిన నామినేషన్ పత్రాలను సంబంధిత ఉద్యోగులకు అందజేయాలన్నారు ఎవరైనా మార్చుకొని వారు ఉంటే వారు విధిగా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు.

అదేవిధంగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి యొక్క సీఎంపిఎఫ్ క్లైమ్ ను సి-కేర్స్ పోర్టల్ ఆన్లైన్ పంపే ముందు వారియొక్క వివరములను సరిచూసుకొని సంబంధిత పత్రాలను ఆన్లైన్ లో పొందుపరచి పంపాలని అలాగే ఫార్మర్ ఆర్ సర్వైవర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచవలనని దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించినట్లయితే వారి యొక్క నామిని అనగా భార్యకు పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగునని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఎజిఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా, సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అదికారి చిరంజీవి సీఎం పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, డివైపిఎం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే. దేవదాస్, విజయ సందీప్, వి. అజయ్, ఆఫీసు సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వి. వెంకట రమణ, సింగరేణి సేవ కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్ కొత్తగూడెం ఏరియాలోని అన్నీ మైన్స్ డిపార్ట్మెంట్ సంబందిత క్లారికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

**ఆరోగ్య రహిత జి.పిలుగా తీర్చిదిద్దాలి.**

**అన్ని పీహెచ్సీ లలో మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలి.**

**వనమహోత్సవానికి మొక్కలు సిద్ధంగా ఉంచండి.**

**మహిళా శక్తి ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించడం**

**అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలి...**

**మంచిగా పని చేసే సిబ్బందికి గుర్తింపు...**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**



సూర్యాపేట ,జూన్ 27(వాయిస్ టుడే ప్రతినిధి) ఆరోగ్య రహిత జి.పి.లుగా తీర్చిదిద్దటమే మన ముందున్న లక్ష్యమని అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ లు, జి.పి. కార్యదర్శులు, మెడికల్ అధికారులతో జి.పి.లపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున జి.పి.లలో ఎక్కడకూడా జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులతో పాటు గ్రామ, మండల స్థాయి అధికారులు కలసి పనిచేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే అన్ని పి.హెచ్.సి లలో మందులు, టెస్టింగ్ కిట్స్ , వైద్యాధికారులు అందుబాటులో ఉండి వచ్చే రోజులకు వైద్య సేవలందించాలని సూచించారు. ప్రతి పి.హెచ్.సి లో ఓ.పి శాతం పెరగాలని అలాగే డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫివర్స్ ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

అదేవిదంగా జి.పి.లలో రోజువారీ పారిశుధ్య పనులు ఎప్పడికప్పుడు చేపట్టాలని , వాటర్ ట్యాంక్ లను క్లోరినేషన్ చేపట్టాలని, వర్షం నీరు, మురుగు నీరు నిల్వను గుర్తించి తొలగించి ఆ ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని సూచించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు ఉదయం పూట వాహనాల ద్వారా మెసేజ్ రూపంలో అందించాలని సూచించారు. దోమలు ఉత్పత్తి కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని , గంబుషియా చేప పిల్లలు అవసరం మేరకు తెప్పించటానికి ప్రతిపాదనలు అందించాలని సూచించారు. జి.పి. లలో ఫాగింగ్, స్ప్రెయింగ్ తప్పక చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీరు, వర్షపు,మురుగు నీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని , ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సూచించారు. జి.పి.ల ద్వారా చేసిన పనులకు చెల్లింపులు, వసూళ్లు ఎప్పడికప్పుడు జరగాలని సూచించారు. అదేవిదంగా పూర్తి అయిన జి.పి లలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని , పూర్తి కానీ భవనాల పనులను పూర్తి చేయాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు,వైకుంఠ దామలు, సెగ్రిగేషన్ కేంద్రాల పై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందాలని అలాగే కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. జిల్లాలో వచ్చే జూలై ఒకటి నుండి వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభం కానున్నందున జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటాలని, అన్ని నర్సరీలలో మొక్కల వివరాలు అందించాలని సూచించారు.

మహిళ శక్తి పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్న న్నారు. మహిళా శక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని వారిలో కుట్టు కేంద్రాలు, పౌల్ట్రీ మత్స్య విక్రయ అవుట్లెట్లు, టెంట్ హౌస్ లు ,మీసేవ కేంద్రాలు ,మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో 4 లేదా 5 లబ్ధిదారులను గుర్తించి శిక్షణ ఇవ్వాలన్నారు .జిల్లాలో 11,000 మందికి ఈ పథకం ద్వారా ఆర్థిక బలోపేతం చేయవచ్చున్నారు. ఎం జి ఎనర్జీ ఎస్ కింద చేపట్టిన పనులు పంచాయతీ సెక్రటరీలు కొన్నిచోట్ల సరిగా పాల్గొనడం లేదని, పనులు పూర్తయిన వాటికి ఎఫ్ టి ఓ లు జనరేట్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జూలై 1 నుండి వనమహోత్సవం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలు, ఎంపీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్ నర్సరీలను పరిశీలిం చాలని, జిల్లాలోని 115 సంపద వనాలలో అక్కడక్కడ చనిపోయిన మొక్కల చోట కొత్త మొక్కలను నాటాలని చూడడానికి అందంగా ఉండాలన్నారు. బీట్ ఆఫీసర్ తో టెక్నికల్ గైడేన్స్ ఇప్పించాలని కలెక్టర్ డీఎఫ్ఓకు ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కొత్తగా వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారులను గుర్తించాలని , అలాగే సోప్పిట్స్ కమ్యూనిటీ సో పీట్స్ ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన పరచాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ అలాగే కమ్యూనిటీ సెంటర్స్ ఏర్పాటు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంచిగా పనిచేసే అధికారులకు సిబ్బందికి అండగా ఉంటానని విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండి విధులు నిర్వహించకపోతే అట్టి వారిపై చర్యలు తీసుకుంటానని, ఆకస్మికంగా గ్రామపంచాయతీలు పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. జూలై ఒకటో తేదీ నుండి ఈ సమావేశంలో జెడ్పి సి.ఈ. ఓ వివి అప్పారావు, డే.ఎఫ్.ఓ సతీష్ కుమార్, పి.డి. మధుసూదన రాజు, డి.పి.ఓ సురేష్ కుమార్, నిరంజన్, ఎంపీడీఓ లు, కార్యదర్శులు, , తదితరులు పాల్గొన్నారు.